జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
జర్నలిస్ట్ వార్త KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, మంగళవారం 2-1-2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 08 పేజీలు : 4 వెల : 5-00

# లోక్‌సభ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా కాంగ్రెస్ పావులు



- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న అగ్రనేతలు
- సొంతంగా మెజార్టీ సాధించే సీట్ల గెలుపుపై కసరత్తు
- నితీశ్‌కు ఇండియా కూటమి కన్వీనర్ పదవి అప్పగించే ఛాన్స్
- సీట్ల పంపకాల్లో గందరగోళం లేదన్న ఎన్సీపి నేత సుప్రియా సూలె

న్యూఢిల్లీ,జనవరి1 **జర్నలిస్ట్ వార్త**

వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగుల వేస్తోంది. ఓ వైపు ఇండియాకూటమిని బలోపేతం చేస్తూనే..స్వతంత్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేలా సీట్లు సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లలో స్వతంత్రంగా పోటీ చేయాలనే అంశంపై కాంగ్రెస్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. సుమారు 290 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. రెండ్రోజుల పాటు డిసెంబర్ 29-30 తేదీల్లో జరిగిన అలయెన్స్ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్టు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లలో స్వతంత్రంగా పోటీ చేయాలనే అంశంపై కాంగ్రెస్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. సుమారు 290 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. రెండ్రోజుల పాటు డిసెంబర్ 29-30 తేదీల్లో జరిగిన అలయెన్స్ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్టు చెబుతున్నారు. కూటమి వ్యూహాలను రూపొందించేందుకు ఏర్పాటైన అలయెన్స్ కమిటీ ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సమర్పించనుంది. దీనికి ముందుగా, జనవరి 4న ఆయన ఒక కీలక సమావేశాన్ని ఖర్గే ఏర్పాటు చేయబోతున్నారు. సీట్ల పంపకాల ఏర్పాట్లను ఖరారు చేసేందుకు అన్ని రాష్ట్రాల పార్టీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలతో ఆయన ఈ సమావేశంలో చర్చించనున్నారు. కాగా, దేశవ్యాప్తంగా తమ భాగస్వామ్య

- మిగతా 2లో పేజిలో

## రేపటి నుండి రెండో దశ 'జగనన్న ఆరోగ్య సురక్ష'

- వైద్య ఆరోగ్య శాఖ సర్వ సన్నద్ధం
- ఆర్నెల్లలో 13,459 ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు
- ప్రతి ఇంటినీ రెండుసార్లు సందర్శించనున్న వాలంటీర్లు
- జేఏఎస్ మొదటి దశకు అనూహ్య స్పందన
- మరింత చేరువయ్యేందుకు రెండో దశలో విస్తృతంగా ఏర్పాట్లు




2లో

## 17న మా అబ్బాయి పెళ్లి



2లో

## మంత్రి రజని కార్యాలయంపై దాడి



- 30 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- పక్కా ప్లాన్‌తో దాడి చేశారన్న మంత్రి

వివరాలు 2లో

## సోది చెబుతూ అంగన్వాడీలు నిరసన

జీతాలు పెంచాలని డిమాండ్- 3న కలెక్టరేట్ల ముట్టడికి పిలుపు



2లో

## ఇస్రో శాస్త్రవేత్తలకు సిఎం రేవంత్ అభినందనలు



2లో

# ఎక్కువ పార్లమెంట్ సీట్లను గెలవాలి

కాంగ్రెస్ కార్యకర్తలంతా కష్టపడాలి
షర్మిల ఎపి రాజకీయాల్లో రాణిస్తారు
కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు



హైదరాబాద్,జనవరి **జర్నలిస్ట్ వార్త**

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అన్యాయాన్ని జిల్లాలో సమావేశాలు పెట్టి కేసీఆర్ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని రేవంత్‌రెడ్డి బయటకు తెచ్చారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు చెప్పారు. ప్రజలకు మా మీద నమ్మకం ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సోనియా గాంధీకి అప్పగించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అందరం కష్టపడాలని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి అందరికీ న్యాయం చేస్తాం న్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు తొందర పడుతున్నారని.. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాలు, ఇంటికో ఉద్యోగం అన్నారు ఏ ఒక్కటైన నెరవేర్చారా అని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నార న్నారు. ధరణి పేరు మీద పేదల భూములను కేసీఆర్ ప్రభుత్వం లాక్కుందని మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తామని హనుమంతరావు పేర్కొన్నారు. వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో రాణిస్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... షర్మిల ఏపీలో బాగా

- మిగతా 2లో పేజిలో



# మెట్రో, ఫార్మాసిటీలను రద్దుచేయం

- అనుకూలంగా ఉండేలా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం
- ఎల్బీ నగర్ నుంచి శంషాబాద్‌కు మెట్రో పొడిగింపు
- ఎంజిబిఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్‌కు లైన్
- ఫార్మాసిటీని ప్రత్యేక క్లస్టర్‌గా అభివృద్ధి
- జర్నలిస్టుల సమస్యలకు త్వరలో పరిష్కారం
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి1 **జర్నలిస్ట్ వార్త**మెట్రో పొడిగింపు, ఫార్మా సిటీలను రద్దు చేయమని, వాటిని స్ట్రీమ్‌లైన్ చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ రెండు కూడా గతంకన్నామిన్నగా ఉంటాయని అన్నారు. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో లైన్ ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..



మెట్రో, ఫార్మాసిటీలను రద్దు చేయడం లేదని.. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నామని చెప్పారు. ఎయిర్‌పోర్టుకి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే ఇప్పుడు దూరం తగ్గుంతుందని అన్నారు. బిహెచ్ఇఎల్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు 32 కిలోమీటర్లు వస్తుందన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీస్ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టు కి వెళ్లే మెట్రోలైన్‌కి లింక్ చేస్తామన్నారు. మియాపూర్ నుంచి అవసరమైతే రామచంద్రపురం వరకు... అవసరమైతే మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్సిల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తాం. గచ్చిబౌలి ఏరియా నుంచి ఎయిర్‌పోర్టుకి మెట్రోకి వెళ్లేవారు

- మిగతా 2లో పేజిలో


# ఎగబడి చలాన్లు కడుతున్న వాహనదారులు

## రెండు రోజుల్లోనే రూ.8.44 కోట్ల ఆదాయం



హైదరాబాద్,డిసెంబర్ 29
వాహనదారులతో చలాన్లు కట్టించడానికి అధికారులు ఎన్నో తిప్పలు పడుతుంటారు. భయపెట్టినా, బతిమాలినా ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు చెల్లించడానికి మొగ్గు చూపరు. అయితే అధికారులు తీసుకున్న ఓ నిర్ణయంతో వాహనదారులు మాత్రం ఎగబడి చలాన్లు కడుతున్నారు. ఎంతలా అంటే.. ఏకంగా సర్వర్ హ్యాంగ్ అయ్యేంతలా. వివరాల్లోకి వెళితే.. తెలంగాణలో ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల చెల్లింపునకు భారీ రెస్పాన్స్ వస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 9.61 లక్షల చలాన్లు వాహనదారుల ఇప్పటి వరకు చెల్లించారు. చలాన్ల ద్వారా రెండు రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా రూ.8.44 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. కేవలం హైదరాబాద్ పరిధిలోనే 3.54 లక్షల చలాన్ల చెల్లింపులు జరిగినట్లు తెలిపారు. దీంతో ఒక్క హైదరాబాద్ పరిధిలో చలాన్లతో రూ. 2.62 కోట్ల ఆదాయం సమకూరింది. సైబరాబాద్ పరిధిలో 1.82లక్షల చలాన్ల చెల్లింపు జరగగా రూ.1.80 కోట్ల ఆదాయం వచ్చింది. రాచకొండ పరిధిలో 93 వేల చలాన్ల చెల్లింపు జరగగా.. రూ.76.79 లక్షల ఆదాయం వచ్చింది. చెల్లింపుల తాకిడితో తరచూ సర్వర్ హ్యాంగ్ అవుతోంది. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల వసూలు విషయంలో తెలంగాణ పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాఫిక్ చలాన్ల విషయంలో తెలంగాణ పోలీసులు భారీ డిస్కౌంట్ ఇచ్చారు. గతంలో ఇచ్చిన దాని కన్నా ఎక్కువ వెసులుబాటు కల్పించారు. మరోవైపు ఖమ్మంలోని ట్రాఫిక్ పోలీసులు వాహనాల చలానా డిస్కౌంట్ లపై వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాన సెంటర్‌లలో చలాన్లపై ప్రభుత్వం ప్రకటించిన డిస్కౌంట్‌ల గురించి మైక్‌లోచెబుతూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. సెంటర్లలో వాహనదారులను ఆపి వారికి డిస్కౌంట్‌ల గురించి వివరిస్తూ వారితో చలనాలను కట్టిస్తున్నారు ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు. ఇక, ఈనెల 26వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను డిస్కౌంట్‌తో కట్టే అవకాశం కల్పించారు. జనవరి 10వ తేదీ వరకు చలాన్లను ఆన్‌లైన్‌తో పాటుగా మీ సేవ కేంద్రాల్లో కూడా చెల్లించే వెలుసుబాటు ఇచ్చారు. టూ వీలర్స్, త్రీ వీలర్స్ వాహనాలపై 80 శాతం, ఫోర్ వీలర్స్, హెవీ వెహికల్స్‌పై 60 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ఆర్టీసీ డ్రైవర్స్, తోపుడు బండ్ల వారికి 90 శాతం రాయితీ ఇచ్చింది.

# రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా?



హైదరాబాద్, డిసెంబర్ 29
: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసాపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ స్కీం అర్హుల విషయంలో కొత్త నిబంధనలు తెస్తు న్నట్టు సమాచారం. రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా అందనుందా అనే చర్చ జరుగుతోంది. అలా గే, పెట్టుబడి సాయానికి పరిమితి విధించే దిశగా కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తోందా అనేది కూ డా ప్రశ్న. రైతుభరోసాకు రేషన్ కార్డును లింక్ చేసే దిశగా చర్యలు చేపట్టడమే అందుకు కారణం. ప్రస్తుతం ప్రజాపాలన కార్యక్రవ ంలో భాగంగా 'గ్యారెంటీ' దరఖాస్తులకు రేషన్ కార్డు ప్రతిని జత చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంటే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. దాని ప్రకారమే దరఖాస్తులో రేషన్ కార్డు నంబర్, రైతుభరోసా కాలమ్ ఉన్నాయి. దీన్ని బట్టే పెట్టుబడిసాయానికి, రేషన్ కార్డుకు లింక్ చేస్తారన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. సాధారణంగా ప్రతిసారి సీజన్‌కు ముందుకు కొత్త రైతులు ఎవరైనా
ఉంటే వారి నుంచి ఆయా ఏఈవోలు దరఖాస్తులు స్వీకరించి వారి పేర్లను రైతుబంధు జాబితాలో చేర్చుతారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాకు కొత్త రైతుల ఎంపికను ప్రత్యేకంగా రేషన్ కార్డుతో సంబంధం ఉన్నటువంటి గ్యారెంటీల దరఖాస్తులో చేర్చింది. ఇది ఏ మేరకు సక్సెస్ అవు తుందో పరిశీలించాక ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని తెలిసింది. ఆహార భద్రత నిబం ధనల ప్రకారం తెల్ల రేషన్‌కార్డు పొందాలంటే తడి భూమి 3.5 ఎకరాల వరకు, మెట్ట భూమి 7.5 ఎకరాల వరకు ఉండాలి. అంటే ప్రస్తుతం తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్నవారికి గరిష్ఠంగా 7.5 ఎకరాల వరకు భూమి ఉంటుంది. దీంతో రైతుభరోసాకు తెల్ల రేషన్‌కార్డును లింక్ చేస్తే 7.5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు మాత్రమే పెట్టుబడి సాయానికి అర్హులు అయ్యే అవకాశం ఉంటుంది. ప్రభు త్వం కూడా రేషన్‌కార్డు నిబంధనలకు కాస్త అటుఇటుగా భూ పరిమితి పెట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం రైతుబంధులో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా, 1.52 కోట్ల ఎకరాల భూమి ఉంది. ఇందులో 8 నుంచి 54 ఎకరాల వరకు సుమారు 3 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరి వద్ద 26 లక్షల ఎకరాల భూమి ఉన్నది. వీరికి సుమారు రూ.13 కోట్ల వరకు రైతుబంధు అందు తున్నది. అయితే 8 ఎకరాల్లోపు రైతుల్లోనూ రేషన్‌కార్డు లేని రైతులు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు వారు రేషన్‌కార్డు లేకపోతే రైతుభరోసా ఇవ్వరా? అని ఆందోళన చెందుతున్నారు.
ప్పటికే సీఎం, మంత్రుల సంకేతాలు తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ రైతుభరోసాలో భూ పరిమితికి మద్దతుగానే తన వైఖరిని వెల్లడించింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆ పార్టీ మంత్రి సీతక్క, సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతుభరోసా పరిమితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద భూస్వాములకు, పాడుపడ్డ భూములకు రైతుబంధు ఇస్తున్నారని, దీన్ని కచ్చితంగా సవరిస్తామని స్పష్టం చేశారు. గ్యారెంటీల దరఖాస్తు ఆవిష్కరణ సందర్భంగానూ రైతుభరోసా పరిమితిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించటంతో దీనిపై జోరుగా చర్చ జరుగుతున్నది. అయితే ఈ యాసంగి సీజన్‌కు నిబంధనల్లో మార్పులు చేర్పులకు సమయం లేకపోవటంతో ఈసారికి పాత పద్ధతిలోనే రైతుబంధు పంపిణీ చేస్తోంది.. వానకాలం సీజన్ నాటికి భారీ మార్పులు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా ఎకరానికి రూ.10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఏటా అదనంగా రూ.7,500 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. అంటే ప్రస్తుతం ఏటా రూ.15 వేల కోట్లు అవసరం అవుతుండగా, ఇక నుంచి రూ.22,500 కోట్లు అవసరం కానున్నాయి. అయితే ఇంత ఆర్థిక భారం మోయడం ప్రభుత్వానికి ఇబ్బందికరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

## తెలంగాణలో కరోనా తాజా కేసుల ఎన్ని?

హైదరాబాద్ , డిసెంబర్ 29(?: కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 తో కేసులు పెరుగు తుండటంతో యావత్తు దేశం అప్రమత్తమైన విషయం తెలిసిందే. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది.. మొన్నటి వరకు కరోనా కేసుల వివరాలతో కూడిన రోజువారీ బులిటిన్‌ను విడుదల చేసిన వైద్యారోగ్యశాఖ రెండు రో జులుగా బులిటిన్‌ను నిలిపివేసింది. రాష్ట్రవ్యాప్తంగా రోజూ 10 నుం చి 12 కేసులు నమోదయ్యా యి. అందులో 90 శాతం కేసులు గ్రేటర్ పరిధిలోవే. అనారోగ్యంతో ఉస్మానియా జనరల్ హాస్పిట ల్‌లో చేరిన ఐదుగురు రోగులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ కాగా, వారిలో ఇద్దరు మృతిచెందారు. మరుసటి రోజు బులెటిన్‌ను నిలిపివేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో గురువారం ఒక్కరోజే 87 కేసులు నమోదై, రెండు మరణాలు సంభవించాయి. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో కొవిడ్ తాజా కేసుల సమాచారం ఇవ్వకపోవటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఉత్తర భారతాన్ని కమ్మేసిన పొగమంచు



న్యూఢిల్లీ, డిసెంబర్29 దట్టమైన పొగమంచు ఉత్తర భారతాన్ని కప్పివేసింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, పశ్చిమ మధ్యప్రదేశ్‌ను మరో రెండు రోజులపాటు దట్టమైన పొగమంచు కమ్మేసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 31 తర్వాత పొగ మంచు క్రమంగా తగ్గుతుందని వెల్లడించింది. దీంతో ఉత్తర భారతదేశంలోని చాలా రాష్టాల్లో్ చలి వాతావరణం కొనసాగుతున్నది. చలిగాలుల ప్రభావం వల్ల వచ్చే జనవరి 4 వరకు కనిష్ట
ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రానున్న ఐదు రోజుల పాటు ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రత 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

## ఖైదీలకు సంతానోత్పత్తి హక్కుంది: ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ, డిసెంబర్ 29 తమ వంశాన్ని నిలబెట్టుకునే హక్కు ఖైదీలకూ ఉంటుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. హత్య కేసులో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తికి నాలుగు వారాల పాటు పెరోల్ మంజూరు చేసింది. తన భర్త ద్వారా సంతానాన్ని పొందే అవకాశం కల్పిం చాలన్న అతని భార్య అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరిం చింది. భార్య వయసు 38 ఏళ్లు, భర్త వయసు 41 ఏళ్లను ప్రస్తావిస్తూ....శిక్షా కాలం పూర్తయ్యాక ఆ దంపతులకు సంతానాన్ని పొందే వయసు మీరిపోతుందని, వయోభారం వారి ఉమ్మడి ఆకాంక్షకు అవరోధంగా మారుతుందని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ అభిప్రాయపడ్డారు. తన భర్త ద్వారా సంతానా న్ని పొందాలన్న భార్య హక్కును ప్రభుత్వం అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కేసులోని పూ ర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఖైదీకి తన వంశాన్ని నిలుపుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తీర్పులో వివరించారు. దాంపత్య జీవనం కోసం అనుమతివ్వడం లేదని, వంశాన్ని నిలబెట్టుకోవా లన్న భార్య ఆకాంక్షను, హక్కును గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఖైదీ ఇప్పటికే 14 ఏళ్లుగా జైలులో ఉన్న విషయాన్నీ న్యాయమూర్తి ప్రస్తావించారు. పెరోల్ కోసం రూ.20 వేలకు వ్యక్తిగత బాండును సమర్పించడంతో పాటు ఒకరి పూచీకత్తు ఇవ్వాలని షరతు విధించారు.

## తెలంగాణ 'ప్రజాభవన్' ఘటనలో కొత్త కోణం




హైదరాబాద్, డిసెంబర్ 29 హైదరాబాద్ బేగంపేట లోని ప్రజాభవన్ వద్ద ఈ నెల 23న జరిగిన ర్యాష్ డ్రైవింగ్ కేసులో.. ప్రధాన నిందితుడు సాహిల్‌ను తప్పించి మరొకరిని నింది తుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. అయితే.. ఇందులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడిని ఎలా తప్పించారనే విషయం తాజాగా వెలుగు చూసింది. ప్రమాదం జరిగిన రోజున రాత్రి డ్యూటీలో ఉన్న ఇన్‌స్పెక్టర్ దుర్గారావు.. ఘటనాస్థలం నుంచి సాహిల్‌ను కారులో పంజాగుట్ట ఠాణాకు తీసుకొ చ్చారు. కానిస్టేబుల్‌కు అప్పగించి, పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బ్రీత్‌ఎనలైజర్ పరీక్ష కోసం పంపారు. ఈక్రమంలో నిందితుడు తప్పించుకొని, అప్పటికే బయటున్న కారులో ఇంటికి వెళ్లాడు. తమ డ్రైవర్‌ను తన స్థానంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పంపాడు. అతడితో ప్రమాద సమయంలో తానే కారు నడిపినట్టు వాంగ్మూలం ఇప్పించేలా పురిగొల్పాడు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూశాక కూడా ఉన్నతాధికారులకు ఇన్‌స్పెక్టర్ అసలు విషయం చెప్పకుండా గోప్య త పాటించినట్టు తేలింది. నిందితుడు తప్పించుకొని ముంబయికి, అక్కడి నుంచి దుబాయ్ పారిపో యేందుకు సహకరించినట్టు అధికారులు అంచనాకు వచ్చారు. దర్యాప్తును పక్కదారి పట్టించడంలో ఇన్‌స్పెక్టర్ కీలకంగా వ్యవహరించినట్టు పంజాగుట్ట ఠాణా సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారాలు సేకరిం చారు. ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు గుర్తించాకనే.. ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేసినట్టు స మాచారం. ఈవ్యవహారంలో ఎవరెవరి ప్రమేయం ఉందనే విషయమై ఆరా తీస్తున్నారు.

## ఇన్ చార్జ్‌ల మార్పుపై వైఎస్ఆర్‌సీపీ కసరత్తు

### జగన్ పిలుపుతో తాడేపల్లికి పలువురు ఎమ్మెల్యేలు

అమరావతి,డిసెంబర్29: వైఎస్ఆర్‌సీపీ ఇన్ చార్జ్‌ల మార్పుపై కసరత్తు కంటిన్యూ అవుతోంది. సీఎం జగన్ పిలుపుతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయానికి కొంతమంది ఎమ్మెల్యేలు వచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, విజయవాడ తూర్పు నియోజకవర్గ నేత దేవినేని అవినాష్‌లకు పిలుపు వచ్చింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై సీఎం జగన్ వారితో చర్చించారు. నేతల అభిప్రాయాలు తెలుసుకుని ఇంచార్జ్‌లను ఖరారు చేయనున్నారు. మరోవైపు సీఎం కార్యాలయానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా రావడం చర్చనీయాంసమైంది. గిద్దలూరు సహా ప్రకాశం జిల్లాలో పలు నియోజకవర్గాల ఇంచార్జ్‌ల మార్పుపై సీఎంతో చర్చించనున్నారు బాలినేని. ఏపీలో మార్పులు చేర్పులతో వైసీపీ నేతలకు టెన్షన్ పట్టుకుంది. ఎవరి సీటుకు ఎసరు పడుతుందో తెలియని పరిస్థితితో ఆందోళనలో ఉన్నారు. లోపల అసంతృప్తి ఉన్నా సీఎం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్ సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా.. ఆయన ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని స్పష్టం చేశారు.

## పెళ్ళై ఏడాది కాకముందే నాగశౌర్య వేరు కాపురం..

### షాకింగ్ విషయాలు చెప్పిన తల్లి



అబ్బాయిలు పెళ్ళికి ముందు ఎలా ఉన్నా పెళ్లి తరువాత మారతారు అనేది అందరికి తెల్సిన విషయమే. అత్తాకోడళ్ల మధ్య మగాడు ఇరుక్కున్నాడు అంటే అంతే సంగతులు.ఈ కాలం యువత ఎక్కువ అత్తామామలకు దూరంగా ఉండాలనే కోరుకుంటున్నారు. బంధాలు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది అనేది పెద్దవారు కూడా అర్థం చేసుకుంటున్నారు. ఇక తాజాగా హీరో నాగశౌర్య తల్లి ఉషా ముల్పూరి కూడా అదే విషయాన్ని చెప్పుకొచ్చింది. హీరో నాగశౌర్య ఇండస్ట్రీలో ఎంత ఫేమసో.. అతని తల్లి ఉష కూడా అంతే ఫేమస్. నిర్మాతగా ఆమె ఎన్నో మంచి సినిమాలను టాలీవుడ్ కు అందించింది. అంతేకాకుండా ఉషా ముల్పూరి పేరుతో ఒక రెస్టారెంట్ ను ఓపెన్ చేసి.. మంచి ఫుడ్ ను అందిస్తుంది. ఇక నాగశౌర్య గతేడాది పెళ్లి చేసుకుని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెల్సిందే. కర్ణాటకకు చెందిన ప్రముఖ ఇంటీరియర్ డిజైనర్ అనూష శెట్టిని ఆయన పెళ్లాడారు. బెంగళూరులోని ఓ ఫైవ్ స్టార్ హొటల్‌లో వీరి వివాహం ఘనంగా జరిగింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పెళ్లి తరువాత నాగశౌర్య వేరుకాపురం పెట్టాడని చెప్పి ఆమె షాక్ ఇచ్చింది
" అనూష ఎంతో మంచి అమ్మాయి. తను నాకు మూడేళ్ళ క్రితం నుంచే తెలుసు. శౌర్యకు పర్ఫెక్ట్ జోడీ. ఆమెను కోడలిగా కాకుండా కూతురిలా చూసుకుంటాను. తను కూడా మమల్ని మమ్మా, డాడీ అనే పిలుస్తుంది. నా పెద్ద కోడలు అమెరికాలో ఉంది. అక్కడే యాపిల్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. అనూష ఇంటీరియర్ డిజైనర్. ఇంట్లో అన్ని పనులు చక్కబెట్టుకొని ఆఫీస్ కు వెళ్తుంది. ఎంతో మెచ్యూర్ ఉన్న అమ్మాయి. పెళ్ళైన కొన్నిరోజులకే వాళ్లు వేరు కాపురం పెట్టారు. ఇలా ఉండాలని పెళ్ళికి ముందే చెప్పుకున్నాం. దూరంగా ఉండి అప్పుడప్పుడు కలుసుకుంటేనే బాగుంటుంది. ఇది ఇప్పుడనుకున్నది కాదు.. పిల్లలు పుట్టినప్పుడు, పెరిగినప్పుడే అలా దూరం ఉండాలని అనుకున్నాం.. ఈ జనరేషన్ లో పిల్లలకు ఫ్రీడమ్ కావాలి. మా పిల్లలకు అలాగే ఇచ్చాం. ఇందులో అంతగా ఆలోచించడానికి ఏమి లేదు" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కెసిఆర్

కోరుట్ల,డిసెంబర్29 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. బీర్పూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన పథకా లన్నింటినీ అమలు చేయాలని కోరారు.

## తిరుప్పావైతో భగవంతుడి సేవ !

శ్రీరంగం,డిసెంబర్29 ధనుర్మాసం అంతా సందడిగా సాగుతోంది. .మనం ఏర్పర్చుకున్న కర్మ బంధం అనేది ఒక దీపానికి పట్టిన మసి వలే మన అసలు స్థితిని గుర్తించ వీలులేనట్టుగా అంటి ఉంటుంది. మనకంటూ ఒక ఆనంద స్థితి ఉందని మరచిపోయాం. దాని వల్లే ఎన్నో క్లేశాలు పొందుతూ ఉన్నాం. భగవంతుడు మనల్ని తనంత ఆనంద స్థితికి చేర్చాలని అనుకుంటాడు. మనల్ని ఉద్ధరించడానికై భగవంతుడు ఎన్నోసార్లు అవతరించాడు. మనం ఉన్న ఈ కలియుగానికి భుజం భుజం రాసుకొనేంత చేరువలో ఉన్న ద్వాపర యుగాంతంలో శ్రీకృష్ణుడిగా వచ్చాడు. రామావతారంలో మాదిరిగాకాక తను కేవలం మానవుడిని అనే హద్దు అనేది లేకుండా శ్రీకృష్ణావతారంలోదేవుడిగానే వచ్చాడు . ఎన్నో లీలలు ప్రదర్శించాడు, ఎన్నో ఉపదేశాలు చేసాడు. మనల్ని బాగు చేద్దాం అని కొండంత ఆశతో వచ్చాడు, కానీ మనం మనమే తప్ప మనలో మార్పు అనేది లేదు. ఎండకు ఎండం. వానకు తడవం. గాలికి చెదరం. అట్లాంటి మన ప్రవృత్తికి విసిగి ఉన్న పరమాత్మని మనల్ని ఒక చోటికి చేర్చింది గోదాదేవి. సమస్త వేదాల సారం అని పిలవబడే తిరుప్పావైని భగవంతుణ్ణి చేరే మెట్ల మాదిరిగా అందించింది. ముప్పైపాటల తిరుప్పావైని ధనుర్మాస వ్రతంగా మనకు అందించింది. ఆమె పాడిన పాటల్లో గోపాలుడు ఉన్నాడు. ఆమె పాటలకు శ్రీరంగనాథుడే చలించి గోదాదేవిని తనవద్దకు రప్పించుకొని వివాహమాడాడు. మనకోసం తనను తానే సమర్పించుకుంది గోదాదేవి. ఆమెను స్వీకరించాడు అంటే, ఆమె మాటలని ఒప్పుకున్నట్లే కదా! ఆమె పాడిన పాటల్ని మనం పాడగలిగితే చాలు. తిరుప్పావై తమిళ సంప్రదాయంలో ఓ మహత్తర గ్రంథం. అందులో ఎన్నో భగవత్ విషయాలు దాగివున్నాయి.

## 14 రాష్ట్రాల మీదుగా భారత్ న్యాయ యాత్ర

### - 8న ఖరారుకానున్న రూట్ మ్యాప్



న్యూఢిల్లీ,డిసెంబర్ 29: దేశ ప్రజలను ఏకం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టబోతున్న భారత్ న్యాయ యాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరమవుతున్నాయి. ఇప్పటికే 14 రాష్ట్రాల మీదుగా 67 రోజుల పాటు యాత్ర చేయాలని నిర్ణయించగా.. దీనికి సంబంధించి ఎగ్జాక్ట్ రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించి ముఖ్యనేతల భేటీకి పిలుపునిచ్చింది. ఈ భేటీలో రూట్‌మ్యాప్ తోపాటు లోగో, పాటకు సంబంధించి కూడా నిర్ణయం తీసుకోనున్నారు. జనవరి 8న రూట్‌మ్యాప్, జనవరి 12న యాత్రకు సంబంధించిన ప్రత్యేక పాటను విడుదల చేస్తామని చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. ఇప్పటికే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర తీసుకొచ్చిన పాజిటివ్ వైబ్స్ ఇంకా కాంగ్రెస్ క్యాడర్‌లో కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. అయితే ఈ సారి దేశంలోని తూర్పు ప్రాంతం నుంచి పశ్చిమ ప్రాంతం వరకు భారత్ న్యాయ యాత్ర చేపట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు చేపడుతున్న ఈ యాత్ర మరోసారి సెన్సెషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి మార్చి 20 వరకు ఈ యాత్ర నిర్వహించనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. మణిపూర్ నుంచి ముంబై వరకు మొత్తం 6 వేల 200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో మహిళలు, యువత, బలహీనవర్గాల ప్రజలను కలిసి మాట్లాడుతారు రాహుల్. మణిపూర్ నుంచి మొదలయ్యే ఈ న్యాయ యాత్ర.. నాగాలాండ్, అసోం, మేఘాలయ, బెంగాల్, బిహార్, ఝార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా సాగి మహారాష్ట్రకు చేరనుంది. ఈసారి మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల మీదుగా ఈ యాత్ర కొనసాగనుంది. అయితే గతంలో మాదిరిగా పూర్తిగా పాదయాత్ర కాకుండా.. ఈ సారి మధ్యమధ్యలో బస్సు యాత్ర కూడా ఉండనుంది.

# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...

హనుమకొండబీ జర్నలిస్ట్ వార్త, హనుమకొండ జిల్లా లోని భవాని నగర్ సమీపంలో ఉన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ని వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆత్మకూరు చర్చి లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దుస్తుల పంపిణి...



ఆత్మకూర్‌బీ జర్నలిస్ట్ వార్త ప్రతినిధి,హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని చర్చిని గోపాలస్వామి గుడిని పరకాల నియోజకవర్గ ఎమ్మె ల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు. 2024 కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారంచర్చి ప్రార్థనలో పాల్గొని పాస్టర్ పెరుమాండ్లభాస్కర్ ప్రార్థన ద్వారా యేసయ్య ఆశీస్సులు తీసుకున్నారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే మరియు డాక్టర్ రామకృష్ణ దుస్తులు పంపిణి చేసారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతో పాటు వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో పాల్గొన్నారు, రేవూరి ప్రకాష్ రెడ్డి గ్రామ ప్రజలతో మాట్లాడి తమకు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు, ప్రజలకు ఏ సమస్య ఉన్నా కూడా నేను ఉన్నానని అందరికీ అందుబాటులో ఉంటానని అందరూ ధైర్యంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాల యొక్క హామీలను నెరవేరుస్తున్నారని అందరికీ న్యాయం జరుగుతుందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రకాష్ రెడ్డి అన్నారు. తదుపరి అదే గ్రామంలో పెరుమాండ్ల భాస్కర్ చర్చి పాస్టర్ గా రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ చర్చికి ఆహ్వానించారు, పెరుమాండ్ల భాస్కర్ మాట్లాడుతూ రేవూరి ప్రకాష్ రెడ్డి మేము పిలవగానే మా చర్చికి వచ్చి యేసయ్య దీవెనలు తీసుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల నాయకులు ఎంపిపి రజినికర్ సుమలత సుధాకర్ రెడ్డి రవీందర్ వాసు జయపాల్ రెడ్డి రమేష్ కిరిటీ అయోధ్య తిరుపతి నాగరాజు శ్రీనివాస్ సుదర్శన్, భాస్కర్ సాంబయ్య మైనారిటీ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు చర్చి పెద్దలు ఆనందం విల్సన్ కోర్నెల్ రాజు ప్రకాష్ అశోక్ మధు మహేష్ సాంబయ్య బిక్షపతి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం కోసం విరాళం అందజేసిన కిరణ్ కుమార్ రెడ్డి

### మహా పడిపూజలో ప్రత్యేక పూజలు చేసిన చామల



ఆలేరు బీ జర్నలిస్ట్ ప్రతినిధి, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణం కోసం సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అయ్యప్ప స్వామి మాలాదారులకు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అయ్యప్ప విగ్రహ దాత గా భారీ విరాళం 7 లక్షల,51,000 వేల రూపాయలు ప్రకటించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని శాంతినగర్ లో గురు స్వామి బ్రహ్మశ్రీ డాక్టర్ వెంకటేశ్వర శర్మ. గురు స్వామి యాట శివ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. అయ్యప్ప స్వామి దీవెనలతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం తో పాటు ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని మొక్కుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్. జిల్లా ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్. గురు స్వామి యాట కిషోర్ తదితరులు ఉన్నారు.

# గ్లోరియస్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు...హాజరైన వర్ధన్నపేట

### ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు...




ఐనవోలుబీ జర్నలిస్ట్ వార్త,వర్ధన్నపేట నియోజకవర్గ ఐనవోలు మండలం పున్నేల్ గ్రామంలోని గ్లోరియస్ మినిస్ట్రీ పాస్టర్ మాదారపు ఏలియా ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగినాయి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ జిల్లా సీనియర్ న్యాయవాది నిమ్మని శేఖర్ రావు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బోయినపల్లి దేవేందర్ రావు పింగిలి వెంకట నరసింహారెడ్డి అబిడి రాజిరెడ్డి,ఎద్దు సత్యం, మారినేని వెంకటేశ్వరరావు జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎస్కే ఉస్మాన్ అలీ, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి,బండి మహేంద్ర గౌడ్, ఎండి చోటేమియ, ఎండి అప్సర్, రాకేష్ రెడ్డి, నాగవెల్లి మహేందర్ ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, గ్రామ సర్పంచ్ కత్తి దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇల్లెందుల సారయ్య, సంఘ సభ్యులు జన్నురాజు, సమ్మయ్య, కత్తి సుధీర్,

# నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి.

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



మహబూబాబాద్ జిల్లా బీ జర్నలిస్ట్ వార్త,నూతన సంవత్సరం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ – రాజేందర్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నూతన ఉత్సాహంతో అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. నాయకులు ప్రజలందరూ బొకేలకు బదులుగా నోటు పుస్తకాలు, మొక్కలు తేవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మమ్మల్ని కలవడానికి వచ్చే ప్రతి ఒక్కరు బొకేలకు బదులుగా మొక్కలు, పుస్తకాలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. బహుమతులు రూపంలో వచ్చే పుస్తకాలు, ఇంకా విద్యార్థులు ఉపయోగపడే వస్తువులు ఏమైనా వస్తే చదువుకునే పేద విద్యార్థులకు అందజేస్తామన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ నూతన ఉత్సాహంతో ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

# భక్తులకు ఆటంకం లేకుండా చూడాలి...

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...



వర్ధన్నపేట బీజర్నలిస్ట్ వార్త,భక్తులకు ఆటంకం లేకుండా చూడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలంలోని, కట్రియాల గ్రామ పరిధిలో గల శ్రీ మల్లిఖార్జున స్వామి అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 13,14,15 తేదీ లలో జరగనున్న మల్లన్న దేవుడిని జాతర కు హాజరయ్య భక్తులకు సకల సౌకర్యాలు కల్పింస్తమని తెలిపారు. ప్రాంగణమంతా సందర్శించి గుడికి రోడ్ విషయం పై పూజారులు, గ్రామస్థుల తో, చర్చించారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైలభక్తులకు ఆటంకం లేకుండా చూసి, గుడి అభివృధి చేసుకుందాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబిడి రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గ కో ఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి,సీనియర్ అడ్వకేట్ నిమ్మాని శేకర్ రావు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య, కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు వర్ధన్నపేట సీనియర్ నాయకులు యెద్దు సత్యం,కమ్మగొని ప్రభాకర్ గౌడ్,ఎండీ చోటే,బీసీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదాయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గు జ్జ రవీందర్ రెడ్డి,మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్,బీసీ సెల్ వరంగల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు నాంపెల్ళి రవీందర్,మైనార్టీ నాయకులు ఎండీ వలి పాషా,మహిళ మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,సీనియర్ నాయకులు కట్ట వెంకటయ్య, దొమ్మ టి రాము,గజ్జెల సంజీవ,గజ్జెల రాజు, బండారి వెంకన్న,బండారి కుమారస్వామి గౌడ్,మిట్టపెల్లి వెంకన్న,ముత్యాల దీపక్,తటికాయాల కుమార్,ఎలి కట్టే రాజు, బండారి మల్లయ్య గౌడ్,బెల్లం శ్రీశైలం, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు తాల్లపెల్లి శ్రీనివాస్,బండ ఔత పురం మాజీ సర్పంచ్ మరుపట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిలువేరు కుమార్ స్వామి గారి 64వ జన్మదిన వేడుకలు...



వర్ధన్నపేట జర్నలిస్ట్ వార్త, వర్ధన్నపేట పట్టణ వాస్తవ్యులు సిలువేరు కుమార్ స్వామి 64వ జన్మదిన వేడుకలు సోమవారం అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్లకొండ రవీందర్ గౌడ్,నాగేల్లి సురేష్, ఎలికట్టే యాకయ్య పొన్నాల గాలిబ్, ఎలికట్టే రాములు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రెస్‌క్లబ్ లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు...

### అధ్యక్షుడు వేముల నాగరాజు..




వరంగల్ బీ జర్నలిస్ట్ వార్తా ప్రతినిధి,
గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. క్లబ్ ఆవరణలో కేక్ కట్ చేసి, శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్, కొండల్ రావు, బీఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మెండు రవీందర్, గాడిపల్లి మధు, కక్కెర్ల అనిల్, కంకణాల సంతోష్, నూటంకి ప్రభాకర్, ఆర్వీ ప్రసాద్, రొజనాల శ్రీనివాస్, సాయిరెడ్డి,గోపి, పొగాకుల అశోక్, రజనికుమార్, అనుముల ప్రభాకర్, రామకృష్ణాచారి, రవీందర్ , నాగరాజు, బరుపటి సంపత్, మట్ట దుర్గాప్రసాద్,గజ్జి సురేష్,ప్రెస్ క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, దుర్గా ప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీశ్, అంజి,ఆంజనేయులు, దిలిప్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర సందర్భంగా కిటకిటలాడిన చర్చీలు...



వర్ధన్నపేటబీ జర్నలిస్ట్ వార్త,వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 31 సాయంత్రం నుంచే చిన్న పెద్దా అని తారతమ్యం లేకుండా న్యూఇయర్ వేడుకలకు గ్రాండ్‌గా వెల్కం చేసేందుకు అంతా ఎదురు చూశారు. అర్ధరాత్రి 12 గంటలు అవ్వగానే బాణా సంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపుకున్నారు. సోమవారం వర్ధన్నపేట మండలం నల్లవెల్లి గ్రామంలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు
ఘనంగా నిర్వహించుకున్నారు చిన్న పిల్లలతో కేక్ కట్ చేయించి సంఘములో బట్టల పంపిణీ నిర్వహించారు. ప్రార్థనలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా మంచి మనసుతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా, అబ్రహం, కరుణాకర్, భాస్కర్, ప్రవీణ్ ,దయాకర్, కృష్ణవేణి స్వరూప సౌజన్య విజయ రక్షణ తదితరులు పాల్గొన్నారు.

# సోది చెబుతూ అంగన్వాడీలు నిరసన




జీతాలు పెంచాలని డిమాండ్
3న కలెక్టరేట్ల ముట్టడికి పిలుపు

విజయవాడ,జనవరి1 కొత్త సంవత్సరంలో ముఖ్యమంత్రి మనసు మారి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వేతనాలు పెంచాలని కోరుతూ కేక్ కట్ చేసి, అనంతరం సోది చెప్పి నిరసన వ్యక్తం చేశారు. సోది చెబుతూ రాధా అనే అంగన్వాడీ వర్కర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్సు యూనియన్ జిల్లా అధ్యక్షులు బి పైడిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లు సమ్మె చేపట్టి 21 రోజులు అవుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మా వేతనాలు పెంచి, గ్రాట్యుటీ చెల్లించే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. కొత్త సంవత్సరం లో నైనా ముఖ్యమంత్రి స్పందించి మాకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం కోసం స్పష్టమైన హామీ ఇచే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు ఏ.జగన్మోహన్, సుశీల,ఉష అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న 21వ రోజు సమ్మెలో పాల్గొన్న నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా ఇందుకూరుపేట సిఐటియు నాయకులు, మైపాటి కోటేశ్వరరావు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు. రాజంపేటలో 21వ రోజు సమ్మెలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద పొర్లు దండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సైతం కుటుంబాలను వదిలి మహిళలు రోడ్డులెక్కుతున్నారంటే ఇది కేవలం జగన్మోహన్ రెడ్డి పుణ్యమేనని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. మైదుకూరులో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న నిరసనలో భాగంగా సోమవారం స్థానిక సిడిపివో కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ నిరసనను తెలిపారు. నూతన సంవత్సరం రోజు కూడా అంగన్వాడిలు తమ హక్కుల సాధనకై దీక్షా శిబిరం వద్ద ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వదిలిపెట్టి అంగన్వాడీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాటం, అంతాక్షరి నిర్వహించారు. లేపాక్షి మండలంలోని అంగన్వాడీ సిబ్బంది కోలాటం ఆడి నిరసన తెలిపారు. అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి జనవరి 3 చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ , రామ్మూర్తి నాయుడు రాజాం తాసిల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మె శిబిరంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 21 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పరిష్కారం చేయకుండా సమస్యను జట్లం చేస్తుందని, అంగన్వాడీలకు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యువిటీ అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రభుత్వానికి పరిష్కారం చేయాలనే ఆలోచన కంటే విచ్ఛన్నం చేయాలని ఆలోచన రోజురోజుకీ పెరుగుతుందని దీన్ని మార్చుకోవాలని, ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అంగన్వాడీ ఉద్యమం కూడా జగముండిగా ఉద్యమాలు నిర్వహిస్తారని హెచ్చరించారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం చేయాలని లేదంటే ఈ పోరాటం ఉద్యమ రూపం మారుతుందని హెచ్చరించారు.

# జపాన్‌లో తీవ్ర భూకంపం

టోక్యో,జనవరి1 నూతన సంవత్సరం 2024 మొదటి రోజున జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.6 నమోదయింది. సోమవారం ఉత్తర మధ్య జపాన్‌లో సంభవించినట్టుగా అంతర్జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి. పశ్చిమ ప్రాంతాల్లో వరుసగా బలమైన భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించాయి. నీగాటా, టొయామా పరిధిలోని తీర ప్రాంతాల్లో సునామీ వచ్చే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ ఇషికావా హెచ్చరించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4:10 గంటల సమయంలో ఈ తీవ్ర భూకంపం సంభవించింది. దీంతో జపాన్ పశ్చిమ తీర ప్రాంతంలో సముద్రం అల్లకల్లోలంగా మారిపోయింది. హై స్పీడ్ ట్రైన్లను జపాన్ ప్రభుత్వం నిలిపి వేసింది. తీవ్ర భూకంపం నేపథ్యంలో అణు విద్యుత్ ప్లాంట్లలో తనిఖీలు చేయనున్నామని హకురికి ఎలక్ట్రిక్ పవర్ తెలిపింది. సునామీ హెచ్చరికల నేపథ్యంలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని వాతావరణ సంస్థ 'ఇషికావా' అప్రమత్తం చేసింది. ప్రజలు వీలైనంత త్వరగా ఎత్తైన ప్రాంతం లేదా సమీపంలోని భవనాలపైకి ఎక్కాలని కోరింది. వాజిమా సిటీ తీరంలో అలలు ఒక మీటర్ కంటే ఎక్కువ ఎత్తులో ఎగసిపడినట్టు స్థానిక మీడియా 'ఎన్‌హెచ్‌కే టీవీ' పేర్కొంది. కాగా ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం అందాల్సి ఉంది. 2011లో జపాన్‌లో భారీ భూకంపంతో సునామీ వచ్చింది. అనేక పట్టణాలుగా దెబ్బతిన్నాయి. ఫుకుషిమా అణు కేంద్రం కూడా దెబ్బతిన్న విషయం తెలిసిందే. న్యూఇయర్ సెలబ్రేషన్స్ లో ఉన్న జపాన్ దేశానికి షాక్.. అత్యంత భారీ భూ కంపం వచ్చింది. రిక్టర్ స్కేల్ పై 7.5 తీవ్రతగా నమోదైంది. కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్ కమ్ చెప్పే సమయంలో.. తెల్లవారుతూనే జపాన్ ప్రజలు బ్యాడ్ న్యూస్ విన్నారు. ఇషికావా కేంద్రంగా ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు జపాన్ వాతావరణ శాఖ ప్రకటించింది. నీగాటా, టొయామా, యమగటా, ఫుకుమా, హ్యోగో, ప్రిఫెక్చర్ తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు ఇవ్వటంతోపాటు.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అదే విధంగా అలలు 5 మీటర్ల కంటే ఎత్తులో ఎగసిపడే అవకాశాలు ఉన్నాయని.. ప్రజలు అందరూ సముద్రం నుంచి దూరంగా వెళ్లాలని సూచించింది. గతంలో సునామీలు విరుచుకుపడినప్పుడు కూడా 7.5 తీవ్రతతలోనే భూకంపాలు వచ్చాయి. దీంతో జపాన్ దేశం వణికిపోతుంది. భూకంపం సముద్రంలో రావటంతో.. సునామీ వల్ల ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందో అనే భయం వెంటాడుతుంది.సునామీ అలలు తీరానికి రావటానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది అంటున్నారు అధికారులు. ఈలోపు తీర ప్రాంత ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.
న్యూఇయర్ వేడుకలు చాలా వరకు సముద్ర తీరాల్లో ఏర్పాటు



చేశారు. జనం కూడా ఎక్కువగా ఆయా ప్రాంతాలకు తరలి వచ్చారు. ఈ క్రమంలోనే అధికారులు అప్రమత్తం అయ్యారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నూతన సంవత్సర వేడుకలు...

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వర్ధన్నపేట: జర్నలిస్ట్ వార్త,
నూతన సంవత్సరం సంద ర్భం గా వర్ధన్నపేట మున్సి పాలిటీ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వద్దన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నూతన ఉత్సాహంతో అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు అధికారులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు నాకు నూతన సంవత్సర సందర్భంగా నన్ను కలిసి శు భాకాంక్షలు. తెలియజేసినందుకు వచ్చేటప్పుడు బొకేలు, శాలువాలు కాకుండా విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్, పెన్నులు, విద్యార్థులకు సంబంధించిన వస్తువులు తీసుకొని రాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి, సీనియర్ అడ్వకేట్ ఇమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య, కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట సీనియర్ నాయకులు ఎద్దు సత్యం, కమ్మగొని ప్రభాకర్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుజ్జ రవీందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి..



ఐనవోలు : జర్నలిస్ట్ వార్త,హనుమకొండ జిల్లాఐనవోలు మల్లికార్జున స్వామి ని స్టేషన్ ఘన్పూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించు కున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా విజయం సాధించి నూతన సంవత్సర సందర్భంగా మల్లికార్జున స్వామి ని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వారి వెంట డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు,
ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు దంపతులు,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మునిగల సమ్మయ్య, సర్పంచ్ జన్ను కుమార స్వామి,ఐనవోలు ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు,నందనం సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, బుర్ర రాజశేఖర్, విజయభాస్కర్, పిఎసిఎస్ జఫర్గడ్ చైర్మన్ కరుణాకర్, నాయకులు పాల్గొన్నారు.

## ఇషికావా తీరాన్ని తాకిన సునామీ..

పలు ప్రాంతాల్లో నిలిచిన విద్యుత్



టోక్యో : జపాన్‌లో వరుస భూ ప్రకంపనల అనంతరం సునామీ తాకింది. సెంట్రల్ జపాన్ ఉత్తర తీరంలో ఒక మీటర్ కంటే ఎక్కువ ఎత్తులో అలలు విరుచుకుపడినట్లు అధికారులు తెలిపారు. ఇషికావాలోలోని వాజిమా ఓడరేవును 1.2 మీటర్ల ఎత్తులో అలలు తాకాయని జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది. ఐదు మీటర్ల ఎత్తు వరకు అలలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా హెచ్చరించింది.సోమవారం ఉదయం రిక్టర్‌స్కేలుపై 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దీంతో ఇషికావా, హోన్షు ద్వీపంలోని పశ్చిమ తీరానికి సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. స్థానికులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా జపాన్ స్టేట్ క్యాబినెట్ సెక్రటరీ యోషిమాసా హయాషి హెచ్చరికలు జారీ చేశారు. ఉదయం నుండి 4.0 తీవ్రతతో వరుసగా 90 నిమిషాల వ్యవధిలో 21 ప్రకంపనలు వచ్చాయని, దీంతో 33,500 నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని హొకురికు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ తెలిపింది. పలు జాతీయ రహదారులను మూసివేశారు. ఇషికావాలోని నోటో ప్రాంతం మరియు టోక్యోకు మధ్య బుల్లెట్ ట్రైన్ సర్వీసులను నిలిపివేసినట్లు తెలిపారు.సునామీ మరియు భూకంపం ప్రభావిత ప్రాంతాల్లోని అణు విద్యుత్ ప్లాంట్ల నుండి రేడియో ధార్మికత లీక్ అయ్యే ప్రమాదం లేదని జపాన్ న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ అధికారి తెలిపారు. రష్యా తూర్పు నగరాలైన వ్లాడివోస్టాక్, నఖోడ్కాల్లో కూడా సునామీ హెచ్చరికను జారీ చేసినట్లు నగరమేయర్‌లను ఉటంకిస్తూ స్థానిక మీడియా తెలిపింది.

## నడిరోడ్డుపై న్యూ ఇయర్ వేడుకలా?

- మండిపడ్డ స్థానిక ప్రజలు

నెల్లూరు,జనవరి1 కావలిలో రూల్స్ బ్రేక్ చేసిన డీఎస్పీ వెంకటరమణపై స్థానికులు మండిపడ్డారు. కావలిలో నడిరోడ్లపై న్యూఈయర్ వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ముందుగానే డీఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి వేళల్లో కావలి డీఎస్పీ కార్యాలయం ఎదుటనే వైసీపీ శ్రేణులు నడిరోడ్డుపై వేడుకలు నిర్వహించాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో పాటు, డీఎస్పీ వెంకటరమణ కూడా పాల్గొనడం గమనార్హం. వేడుకల చివరిలో వైసీపీ రెండు వర్గాలు కొట్లాట జరిగింది. అసలు వేడుకలు నిర్వహిస్తేనే అరెస్ట్ చేస్తామన్న డీఎస్పీ.. ఆ వేడుకల్లో పాల్గొనడం.. పైగా రెండు వర్గాల మధ్య గొడవ జరిగినా కూడా చూస్తూ ఉండటంపై డీఎస్పీ వెంకట రమణపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ ఎమ్మెల్యే, శ్రేణుల విషయంలో పోలీసులకి రూల్స్ వర్తించవా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## కిక్కిరిసిన ఆలయాలు..

యాదాద్రీశుని దర్శనానికి 3 గంటలు



హైదరాబాద్: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. యాదగిరిగుట్ట, వేములవాడ, భద్రాచలం, భద్రకాళి టెంపుల్, బాసరతోపాటు హైదరాబాద్‌లోని బిర్లా టెంపుల్, చిలుకూరు బాలాజీ ఆలయం, దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయం సహా పలు క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు.యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతున్నది. ప్రత్యేక దర్శనానికి 2 గంటలు పడుతున్నది.ఇక వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. సోమవారం అందునా కొత్త ఏడాది తొలిరోజు కావడంతోపాటు మేడారం జాతరకు ముందుగా రాజన్నను దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్నారు. దీంతో గర్భగుడిలో ఆర్జిత సేవలను అధికారులు రద్దుచేశారు. గుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు.. స్వామివారికి కోడె మొక్కులను చెల్లించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో భక్తుల కోలాహలం నెలకొన్నది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

## నేను హిందువునే.. వాళ్లలా కాదు..



పట్నా: తాను హిందువునని, కానీ బీజేపీ వాళ్లవలే రాజకీయ ప్రయోజనాల కోసం బహిరంగా ప్రదర్శించనని జనతా దల్(యునైటెడ్) సీనియర్ నేత రాంజన్ సింగ్ అలియాస్(లలన్ సింగ్) మండిపడ్డారు.ఆయన జేడీయూ పార్టీ చీఫ్ పదవి నుంచి తప్పుకున్న తర్వాత మొదటిసారి ముంగేర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో శనివారం పర్యటించారు.ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ సభలో లలన్ సింగ్ మాట్లాడారు.మతం, దేవుడిపై విశ్వాసం అనేని రాజకీయ ప్రయోజనాల కోసం బహిరంగంగా ప్రదర్శిల్సిన అవసరం లేదన్నారు. తాను కూడా పవిత్రమైన హిందువునని, దేవుడిపై అధికమైన విశ్వాసం కలవాడినిని తెలిపారు. కానీ, బీజేపీ నేతలవలే తాను మతాన్ని బయటకు ప్రదర్శించని మండిపడ్డారు. ఆధ్యాత్మిక ప్రదేశాలు.. ప్రదర్శన వస్తువులు కాదని దుయ్యబట్టారు.బీజేపీ వాళ్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. దీనికి తోడు మీడియా సైతం స్పాన్సర్ చేయబడిన వార్తలవలే ప్రజల్లో?కి వ్యాప్తి చేస్తోందని అన్నారు.బిహార్ ప్రభుత్వం, జేడీయూ మధ్య చీలికలు వచ్చాయన్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. అటువంటి వదంతులు అన్ని సత్యదూరమని స్పష్టం చేశారు.

## తిరుమలలో ముగిసిన ఉత్తరద్వార దర్శనం

నేటినుంచి శ్రీవారి సర్వదర్శనం పునరుద్ధరణ


తిరుమల,జనవరి1 కొత్త ఏడాది మొదటి నెలలో తిరుమల శ్రీవారి ఆలయంలో విశేష పర్వదినాలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని టీటీడీ అధికారికంగా తెలిపింది. జనవరి నెలలో మొత్తం 11 విశేష పర్వదినాలున్నట్లు టీటీడీ తెలిపింది. 1న శ్రీవారి ఆలయంలో పెద్దశాత్తుమొర, వైకుంఠద్వార దర్శనం ముగిసింది. ఇదిలా ఉంటే మంగళవారం భక్తులకు శ్రీవారి సర్వదర్శనాన్ని తిరిగి ప్రారంభిం చనున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రారంభించిన ఉత్తర ద్వారాదర్శనం నేటితో ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 23 నుంచి 10 రోజులపాటు ప్రారంభంకాగా నిత్యం 60 వేల నుంచి 80 వేల మంది భక్తుల దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు సర్వదర్శనాన్ని రద్దు చేసి, దాదాపు 8 లక్షల మందికి పైగా ప్రత్యేక ఉచిత టోకెన్లు ఉచితంగా పంపిణీ చేసి ఉత్తర ద్వారదర్శనాని కి ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జనవరి 5న శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు ముగియనుండగా, జనవరి 6న తిరుమల శ్రీవారు తిరుమలనంబి సన్నిధికి వేంచేపు చేస్తారు. ఇక జనవరి 7న సర్వ ఏకాదశి కాగా, జనవరి 9న తొండరడిప్పొడి యాళ్వార్ వర్షతిరునక్షత్రం నిర్వహించనున్నారు. జనవరి 14న భోగిపండుగ, ధనుర్మాసం ముగుస్తుంది. ధనుర్మాసం నెల రోజులు తిరుప్పావై సేవను నిర్వహించ నున్నారు. జనవరి 15వ తేదీన మకర సంక్రాంతి నుంచి సుప్రభాత సేవ పునఃప్రారంభించనున్నారు. జనవరి 16న తిరుమల శ్రీవారు పార్వేట మండపానికి వేంచేపు చేయగా కనుమ పండుగను టీటీడీ నిర్వహించ నుంది. జనవరి 25న శ్రీరామకృష్ణతీర్థ ముక్కోటి శాస్త్రోక్తంగా నిర్వహించ నున్నారు. జనవరి 28న తిరుమొళి శైయాళ్వార్ వర్ష తిరునక్షత్రం, జనవరి 31న కూరత్తాళ్వార్ వర్షతిరునక్షత్రం నిర్వహించనున్నారు.

## న్యూ ఇయర్‌లో ఇస్రో మరో ఘనత

పీఎస్ఎల్వీ–సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతం
ఆదిత్య మిషన్ సక్సెస్‌గా సాగుతోందన్న ఇస్రో చైర్మన్

శ్రీహరికోట,జనవరి1 భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికింది. అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత క్లిష్టమైన కృష్ణ బిలాల అంటే బ్లాక్‌హోల్ అధ్యయనమే లక్ష్యంగా పీఎస్ఎల్వీ–సీ58 రాకెట్‌ను ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్‌ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి నిప్పులుచిమ్ముతూ రోదసీలోకి దూసుకెళ్లిన వాహకనౌక 21.5 నిమిషాల్లో నిర్దేశిత కక్ష్యలోకి అత్యాధునిక ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. దీంతోపాటు మరో పది ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళు న్నది. ఖగోళ శాస్త్రంలో సరికొత్త చరిత్రకు ఇస్రో నాంది పలుకబోతున్నది. ఇది భారత్ తొలి పొలారిమెట్రీ మిషన్ కాగా.. ప్రపంచంలో రెండోది. ఇంతకు ముందు ఈ తరహా మిషన్ అమెరికా
చేపట్టింది. సవాళ్లతో కూడుకున్న పల్సర్‌లు, బ్లాక్‌హోల్ ఎక్స్ రే బైనరీలు, యాక్టివ్ గెలాక్సీ న్యూక్లియోలు, న్యూట్రాన్ స్టార్స్, నాన్ థర్మల్ సూపర్ నోవా అవశేషాలతో సహా విశ్వంలో గుర్తించబడిన 50 ప్రకాశవంతమైన మూలాలను ఎక్స్‌పోశాట్ అధ్యయనం చేయనున్నది. ఈ ఉపగ్రహాన్ని 500–700 కిలోమీటర్ల దూరంలో వృత్తాకార దిగువ భూ కక్ష్యలో ప్రవేశపెడుతారు. ఐదేండ్లపాటు సేవలందించనున్న ఎక్స్‌పోశాట్‌లో రెండు పేలోడ్స్ ఉన్నాయి. పాలీఎక్స్ (ఎక్స్–కిరణాలలో పొలారిమీటర్ పరికరం), ఎక్స్–రే స్పెక్ట్రోస్కోపీ, టైమింగ్ (ఎక్స్‌పెక్ట్–ఎక్స్‌స్పీఈసీటీ)ను అమర్చారు. పాలీఎక్స్‌ను రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తయారు చేయగా, ఎక్స్‌పెక్ట్‌ను యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌కు చెందిన స్పేస్ ఆస్ట్రానమీ గ్రూప్ రూపొందించింది. ఖగోళ వస్తువులు, తోకచుకుల నుంచి సుదూర గెలాక్సీల వరకు సమాచారాన్ని ఎక్స్‌పోశాట్ సేకరించనున్నది. ఇకపోతే ఆదిత్య ఎల్1 మిషన్ సక్సెఫుల్‌గా సాగుతోందని ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. నిర్దేశిత ఎల్ 1 పాయింట్ వద్దకు ఆదిత్య ఉపగ్రహం జనవరి ఆరో తేదీన చేరుకోనున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. ఇవాళ పీఎస్ఎల్వీ సీ58 ఎక్స్‌పోశాట్ మిషన్ ప్రయోగం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎక్స్‌పోశాట్ ద్వారా కృష్ణ బిల్వాల అధ్యయనం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్స్ రే పోలారిమెట్రీ మిషన్ విశిష్టమైందని, ఈ మిషన్ అందించే డేటాను అధ్యయనం చేసేందుకు సుమారు 100 మంది శాస్త్రవేత్తలను కూడా రిక్రూట్ చేస్తున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. బ్లాక్ హోల్స్ గురించి ఆ శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా స్టడీ చేయనున్నట్లు చెప్పారు.



# గతేడాది నాకెంతో ప్రత్యేకం

## అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు గడిచిన ఏడాది ఎంతో ప్రత్యేకం. 'పుష్ప' మాస్ మసాలా చిత్రంలో ఉత్తమ నటనకుగానూ ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి దాకా ఎవరూ సాధించలేని ఘనతను అల్లు అర్జున్ సాధించి చరిత్ర సృష్టించారు. ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన ఓ ట్వీట్ చేశారు. గత ఏడాది తాను ఎన్నో ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. అభిమానులు అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెబుతూ.. 2023 అందించిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 'పలు విధాలుగా 2023 నాకెంతో ప్రత్యేకం. గడిచిన ఏడాది నా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. కృతజ్ఞతతో ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతున్నా' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం.. 'పుష్ప 2'తో బిజీగా ఉన్నారు బన్నీ. ప్రేక్షకుల అంచనాలను అందుకునేలా దర్శకుడు సుకుమార్ 'పుష్ప2'ను రూపొందిస్తున్నారు. జాతర నేపథ్యంలో వచ్చే సన్నివేశంలో అల్లు అర్జున్ గంగమ్మ తల్లిగా కనిపించడం సినిమాకే హైలైట్‌గా ఉంటుందని సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ఈ ఏడాది ఆగస్టు 15న పుష్ప -2 విడుదల కానుంది.




# దేవర నుంచి ఎన్టీఆర్ లుక్స్

ఎన్టీఆర్ హీరోగా,జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న 'దేవర'చిత్రం అప్‌డేట్ గురించి ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కొత్త సంవత్సరం వచ్చిన వేళ టీజర్, గ్లింప్ ఏదైనా వదులుతారేమో అని ఎదరుచూశారు. కానీ ఎన్టీఆర్ కొత్త లుక్‌తో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దాంతో అభిమానులకు ఓ శుభవార్త కూడా చెప్పారు. ఈ నెల 8న పవర్‌ఫుల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిఫైయింగ్ దేవర ఈయర్' అంటూ ఎనిమిదో తేదిన సాలిడ్ గ్లింప్స్ రాబోతోంది అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పడవ మీద రౌద్రంగా చూస్తూ నిల్చున ఎన్టీఆర్ లుక్ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. ఆమెకిది తెలుగులో తొలి చిత్రం. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధా ఆర్ట్స్ పతాకంపై సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు.




# సంక్రాంతి సినిమాలకు పెరిగిన పోటీ నాసామిర రంగ విడుదలపై అనుమానాలు

నాగార్జునతో కొత్త దర్శకుడు విజయ్ బిన్నీ తో చేస్తున్న 'నా సామి రంగ'విడుదల తేదీ అధికారికంగా ప్రకటించారు. జనవరి 14న సంక్రాంతి పండగ సినిమా పోటీలో ఉన్నామని చెప్పారు.

ఈ సినిమా విడుదల తేదీతో ఈసారి పోటీ చాలా రసవత్తరంగా వుండబోతోంది అని పరిశ్రమలో అందరూ ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు టించిన 'గుంటూరు కారం' తేజసజ్జ నటించిన 'హనుమాన్' ఊజీనిబీపజీని జనవరి 12న విడుదల అవుతూ ఉండగా, వెంకటేష్ నటించిన 75వ సినిమా 'సైంధవ్' జనవరి 13న, అదే రోజు రవితేజ నటించిన 'ఈగిల్' కూడా విడుదలవుతోంది. ఇప్పుడు నాగార్జున సినిమా జనవి 14న విడుదలవుతోంది అని ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇంకో పక్క తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఈ సినిమా నిర్మాతలతో సమావేశం అవుతూ వున్నారు. ఎందుకంటే కొన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం, అందుకని తేదీలు మార్చుకోండి అని అంటున్నారు, కానీ ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. అయితే తాజా సమాచారం ప్రకారం నాగార్జున 'నా సామి రంగా' సినిమా షూటింగ్ ఇంకా చాలా వుంది అని ఒక సమాచారం.

# టిల్లు-2 పోస్టర్ విడుదల





టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2. డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటిస్తోంది. ఈ మూవీని సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ టికెటే కొనకుండా పాటకు మంచి స్పందన వస్తోంది.ఇదిలా ఉంటే.. న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో బెడ్‌పై టిల్లు ఉండగా.. తన ఒడిలో కూర్చొని అనుపమ ఇచ్చే లుక్ అభిమానులు మతి పోగొడుతుంది. ఇక ఈ లుక్‌లో అనుపమ టూ హాట్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# చిరంజీవి తాజా చిత్రం

## రానా ఔట్..కునాల్ కపూర్ ఇన్



మెగాస్టార్ చిరంజీవి 'బింబిసార' సినిమా దర్శకుడు మల్లిడి వశిష్టతో ఒక ఫాంటసీ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా మొదలై, చాలా సన్నివేశాల చిత్రీకరణ కూడా జరుగుతోంది. అయితే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించే ముందు ఈ సినిమాలో రానా దగ్గుబాటి విలన్ గా చేస్తున్నారని ప్రచారం సాగింది.

ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం రానా దగ్గుబాటి ఈ సినిమా నుండి తప్పుకున్నారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా ఫాంటసీ మూవీ అవటం, ఇందులో రానా వెయ్యబోయే పాత్ర అతను ముందు ముందు చెయ్యబోయే హిరణ్యకశిపుడి పాత్రతో పోలి ఉండటం అందుకు కారణం అని అంటున్నారు. ఈ రెండు పాత్రలు ఒకే విధంగా కనిపిస్తాయని రానా అనుకోవటంతో చిరంజీవి సినిమా నుండి రానా తప్పుకున్నారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. రానా తప్పుకోవడంతో చిత్ర నిర్వాహకులు వెంటనే అతనికి బదులు హిందీ నటుడు కునాల్ కపూర్ ని తీసుకున్నారని తెలిసింది. కునాల్ కపూర్ ఎక్కువ తెలుగు సినిమాలు చెయ్యలేదు, ఇంతకు ముందు నాగార్జున నాని లు నటించిన 'దేవదాస్' సినిమాలో ఒక పాత్ర చేసాడు. అంతే తరువాత ఇప్పుడు ఈ చిరంజీవి సినిమాలో నటిస్తున్నారు. రానా బదులుగా ఈ సినిమాలోకి వచ్చిన కునాల్ కపూర్ ఈ సినిమా కోసం షూటింగ్ కూడా మొదలెట్టేసాడు అని తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం అన్నపూర్ణ స్టూడియోలో ఈ సినిమా చిత్రీకరణలో కునాల్ కపూర్ పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఇతను ఈ సినిమాలో విలన్ గా చేస్తున్నారు. ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నారు, ఎంఎం కీరవాణి సంగీత దర్శకుడు.